# ప్రవర్తన నియమావళి

సంబంధిత చట్టాలు, నియమాలు మరియు నిబంధనలను అనుసరించి వ్యాపారం చేయడానికి మరియు వ్యాపార నడవడిని, నైతిక వ్యవహారాలని అత్యధిక ప్రమాణాలలో ఉంచడానికి ఐ టి జెడ్ క్యాష్ కార్డు **లిమిటెడ్ (ఐ సి సి ఎల్)** పూనుకుంది.

కంపెనీ మరియు దాని యొక్క భాగస్వాములు ఆశించే, పాటించవలసిన ప్రమాణాలని డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు తెలుసుకొనేలా నడవడిని మరియు సరైన చర్యలని మార్గదర్శకాలుగా కోడ్ లో ఏర్పాటు చేయడం సరైనదని **ఐ సి సి ఎల్** భావిస్తుంది.

ఈ కోడ్ ప్రకారం, కంపెనీ మరియు దాని యొక్క భాగస్వాముల లాభము కోసం కంపనీ యొక్క డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు, వారికిచ్చిన అధికార పరిధులలో వారికి తెలియ చేసిన నిర్ణయాల్ని మరియు పోలసీలని చేయాలి మరియు అమలు చేయాలి.

ఈ అంకిత భావాల్ని సమర్థించడానికి కావలసిన వ్యాపార విధానాలని మరియు ప్రవర్తన నియమాలని ఈ కోడ్ ప్రతిబింబింప చేస్తుంది. కోడ్ లో ప్రవర్తన ప్రమాణాలని పొందుపరచడం మరియు వీటిని చట్టబద్ధంగా మరియు నియంత్రణ వికాసములు ప్రతిబింబించేలా సవరించడం కంపనీ బోర్డు డైరక్టర్ల ( ది బోర్డ్) భాధ్యత. మార్గదర్శకత్వాన్ని చూపడానికి మరియు నైతిక సమస్యల్ని గుర్తించి వాటిని పరిష్కరించేలా దోహద పడడానికి మరియు నిజాయితీ, భాధ్యతల సంస్కృతి పెంపొందించడానికి ఈ కోడ్ ఉద్దేశించబడింది.

అందరు డైరక్టర్లు మరియు ఉద్యోగులు కోడ్ గురించి తెలిసుకుని దానిని ఆచరించాలి. ఈ కోడ్ ఆచరించడం లో విఫలమైతే, కోడ్ ని ఉల్లంఘించిన వ్యక్తి మీద మరియు దానిని క్షమించిన వారి మీద తగిన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయి. డైరక్టర్లు మరియు ఉద్యోగికి తారసపడే ప్రతి ప్రరిస్థితి వివరించకుండా కోడ్ లో ఉన్న ప్రమాణాలు సాధారణంగా ఉంటాయి. తగిన కేసులలో, ముఖ్యమైన పరిస్థితులలో ఈ కోడ్ ని అనువర్తించడానికి మార్గదర్శకత్వం కొరకు బోర్డును కోరాలి.

ఈ కోడ్ ఉద్దేశాలని అమలు చేయడానికి , కంపనీ సెక్రటరీని కంపనీ కామ్ప్లియన్స్ ఆఫీసర్ లా వ్యవహరించడానికి కంపనీ నియమిస్తుంది. డైరక్టర్ల/ఉద్యోగుల ప్రశ్నలకి సమాధానమివ్వడానికి మరియు ఈ కోడ్ ని పాటించడానికి కావలసిన సహాయం అందివ్వడానికి కంపనీ సెక్రటరీ అందుబాటులో ఉంటారు. కామ్ప్లియన్స్ ఆఫీసర్ దగ్గరకి వచ్చిన ఫిర్యాదులను ఆడిట్ కమిటీ ఛైర్ మెన్ కి అందచేస్తారు.

**అనువర్తన:**

a) ఈ ప్రవర్తన నియమావళి కంపెనీ బోర్డుమెంబర్లు మరియు ఉద్యోగస్థులందరికీ వర్తిస్తుంది.
b) ఈ కోడ్ లో ఉన్న నియమాలు మాములుగా ఉండడంతో మరింత నిర్దిష్టమైన ఆదేశాలను కంపెనీ యొక్క ఇతర సంబంధిత పోలిసీలు మరియు విధానాలని పున:పరిశీలించడానికి డైరక్టర్లని, ఉద్యోగుల్ని అభ్యర్థించారు. ఏమైన సందేహాల్ని స్పష్టం చేసుకోవాడానికి కాంప్లియన్స్ ఆఫీసర్ని సంప్రదించవచ్చు.
c) లిస్టెడ్ కంపనీ కాని కంపనీకి కొన్ని నియమాలు తప్పనిసరికాదు. ప్రస్తుత వాతావరణంలో ఈ నియమాలు ముందుచూపుతో పెట్టినవి.
d) అర్థము

ఈ పోలసీ, విరుద్ధమైన ఉద్దేశము కనిపించకపోతే

- ఏకవచనము, బహువచనమును కూడా కలిగి ఉంటుంది. అలాగనే బహువచనము, ఏక వచనమును కూడా కలిగి ఉంటుంది.
- పురుష లింగం, స్త్రీ లింగం లేదా నపుంసక లింగాల అంతర్భావాన్ని మాత్రమే తీసుకునే ఏదైన పదం లేదా భావం, అన్ని లింగాల అంతర్భావాన్ని తీసుకోవాలి.

**1 సాధారణ ప్రవర్తనా నియమావళి:**

a) **ఐ సి సి ఎల్** తను కార్యకలాపాలు సాగిస్తున్న దేశం యొక్క ఆర్థిక వికాసం నుండి లాభం పొందడానికి కంకణం కట్టింది. **ఐ సి సి ఎల్** తన కార్యకలాపాలు సాగిస్తున్న ప్రాంతంలో, ఆ ప్రాంత ప్రజల క్షేమానికి హాని కలిగించే ఏ ప్రణాళిక లేదా చర్యని చేపట్టదు. చట్టబద్ధంగా మరియు దేశం యొక్క ప్రభుత్వ ఆర్థిక వికాస పోలసీలను అనుసరించి, **ఐ సి సి ఎల్** యాజమాన్య విధానాలు మరియు వ్యాపార ప్రవర్తన ఆదేశానికి, ప్రాంతాలకి లాభం చేకూరుస్తుంది మరియు వీలైనంత వరకు ప్రజలకి సేవలు అందిస్తారు.
b) కంపెనీ వ్యాపార కార్యకలాపాల్ని సాగిస్తున్న దేశం యొక్క మామూలుగా ఆమోదించబడిన మార్గ దర్శకత్వాలు, నియమాలు, ప్రమాణాలు, చట్టాలు మరియు నియంత్రణలు కలిగిన ఎక్కౌంటింగ్ మరియు ఫైనాన్సియల్ రిపోర్టింగ్ ప్రమాణాలని అనుసరించి, **ఐ సి సి ఎల్** తమ ఎక్కౌంట్లని వాస్తవంగా మరియు చక్కగా తయారు చేసి ఉంచుతుంది.అంతర్గత ఎక్కౌంట్లు మరియు ఆడిట్ విధానాలు, కంపనీ యొక్క వ్యాపార లావాదేవీలు మరియు ఆస్తుల అధికారాలు వాస్తవంగా మరియు చక్కగా ప్రతిబింబింప చేయాలి, మరియు వ్యాపార లావాదేవీలు చట్టబద్ధమేనని కంపనీ

బోర్డుకి మరియు భాగస్వాములకి నమ్మకం కలిగించడానికి అంతర్గత నియంత్రణలు ఉండాలి. కావలసిన మొత్తం సమాచారం కంపెనీ ఆడిటర్లకి, ఇతర అధికారమిచ్చిన పార్టీలకి మరియు ప్రభుత్వ సంస్థలకి అందుబాటులో ఉంచబడుతుంది.పుస్తకాలు,రికార్డుల నుంచి ఏ విధమైన లావాదేవీలు తమ ఇష్టానుసారంగా తీసివేయబడవు, అడ్వాన్స్ ఆదాయ గుర్తింపు మరియు రహస్య బ్యాంకు ఖాతాలు మరియు నిధులు ఉండవు. ఫైనాన్షియల్ ఎక్కౌంట్లు మరియు రిపోర్టుల మీద తమ ఇష్టాను సారంగా ముఖ్యమైన సమాచారాన్ని తప్పుగా వివరించినా లేదా/మరియు చెప్పినా అది కోడ్ ని ఉల్లఘించినట్టువుతుంది. అంతేకాకుండా సంబంధిత చట్టాల క్రింద తరివ సివిల్ లేదా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి. ఏ ఉద్యోగి, సముచితము కాని చెల్లింపులు, కమిషన్ లేదా లంచాలను చెల్లించడంగాని, ఆమోదించడంగాని లేదా కుమ్మక్కవడముగాని చేయరాదు.

c) బహిరంగ పోటీ మార్కెట్ల కార్యకలాపాలకి మరియు వికాసానికి పూర్తిగా మద్దతు ఇస్తుంది. నిర్దుష్టంగా, మోనోపోలీలు, ప్రబలమైన మార్కెట్ స్థానములు, ఉమ్మడి సంఘాలు మరియు ఇతర అన్యాయమైన వ్యాపార విధానాలని సృష్టించడం గాని లేదా వాటికి మద్దతునివ్వడం మొదలైన నిర్బంధిత వ్యాపార విధానాలలో **ఐ సి సి ఎల్** పాల్గొనదు. పోటీదారుల ఉత్పాదనలు మరియు సేవలమీద అన్యాయమైన మరియు మభ్యపరిచే వ్యాఖ్యానాలు చేయకుండా **ఐ సి సి ఎల్** తమ సొంత యోగ్యతతో ఉత్పాదనలని మరియు సేవలని విక్రయిస్తుంది. పోటీ సమాచారము, మామూలుగా వ్యాపారం చేస్తున్నప్పుడు మరియు చట్టపరంగా అనుమతించిన ఉత్పాదిత స్థానాలు లేదా మార్గాలనుంచి మాత్రమే సేకరించాలి.

d) ప్రజల మరియు కంపెనీ స్టేక్ హెూల్డర్ల యొక్క సమాచార అవసరాల్ని **ఐ సి సి ఎల్** గౌరవిస్తుంది. ప్రజల అనుబంధ సంస్థలైన మీడియా, ఫైనాన్షియల్ కమ్యూనిటీ, ఉద్యోగులు మరియు భాగ స్వాములకు, ప్రజా సమక్షంలో కంపెనీ మరియు వ్యాపార సమాచారం ఇచ్చినప్పుడు, నిర్దుష్టంగా ఆమోదించబడిన డైరక్టర్లు మరియు ఉద్యోగులు మాత్రమే **ఐ సి సి ఎల్** కి ప్రాతినిధ్యం వహిస్తారు. కంపెనీ సమాచారాన్ని చెప్పడం, ఈ ఆమోదించబడిన ప్రతినిధుల యొక్క ఏకైక భాధ్యత.

e) **ఐ సి సి ఎల్** పేరు, స్వంత లోగో మరియు ట్రేడ్ మార్కు ఎలా ఉపయోగించాలనేది మేన్యువల్ లు , కోడ్ లు మరియు ఒప్పందాలు నిర్ణయిస్తాయి. మరే ఇతర మూడవ పార్టీ, **ఐ సి సి ఎల్** నుండి నిర్దుష్టమైన ఆమోదం లేనిదే లోగోలను ఉపయోగించకూడదు.

**2) కంపెనీ డైరక్టర్లు / బోర్డు మెంబర్లు పాటించవలసిన నియమం:**

a) అన్ని బోర్డు/కమిటీ సమావేశాలకు హాజరవడానికి బోర్డు డైరక్టర్లు/సభ్యులు ప్రయత్నం చేయాలి. ఒకవేళ అతను/ఆమె సమావేశానికి హాజరు కాలేకరోతే ఆ విషయాన్ని సభాధ్యక్షునికి తెలియ

పరచాలి.బోర్డు నిర్వహించబోయే చాలా సమావేశాలకి హాజరు కావడం కుదరకపోవచ్చని మరియు తన భాధ్యతల్ని నిర్వర్తించడం కుదరదని అనిపించినపుడు, అతను బోర్డు సభ్యునిగా కొనసాగించే విషయాన్ని ఆలోచించాలి లేదా వేరే డైరక్టర్ని ఎవరినైనా నియమించే విషయాన్ని ఆలోచించాలి. సమావేశమునకు వచ్చే ముందు, సభ్యులంతా ఎజెండా పేపర్లని మరియు సమావేశ నోటీసుతో పాటు పంపిన ఇతర సంబంధిత డాక్యుమెంట్లని చదివి, అర్థం చేసుకుని చర్చకి సిద్ధమై రావాలి. సభ్యులంతా చురుకుగా మరియు ఫలవంతంగా బోర్డు చర్చలలో పాల్గొనాలి. సమావేశాన్ని ఎలా నియంత్రించి మరియు కొనసాగించాలో అని బోర్డు ఆమోదించిన మార్గదర్శకత్వాలని అను సరించాలి. బోర్డు పరిగణిస్తున్న లేదా చర్చిస్తున్న విషయాలలో సభ్యులు తమ అభిప్రాయాల్ని, వ్యతిరేకాభిప్రాయాల్ని వ్యక్తపరచవచ్చు. నిర్దుష్టమైన 'టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్'తో ఎప్పటికప్పుడు బోర్డు వివిధ కమిటీలని ఏర్పరుస్తుంది.అటువంటి కమిటీ సమావేశాలకి బోర్డుచే నియమించబడిన కమిటీ సభ్యులు హాజరవ్వాలి. 'టెర్మ్స్ ఆఫ్ రిఫెరెన్స్'లో ఉన్న సమస్యలు/విషయాలని నిర్దేశించిన కాలంలో మరియు ఫార్మేట్ లో అయ్యేటట్టు కమిటీ చూడాలి. ప్రస్తుతం బోర్డు ఈ క్రింద ఇచ్చిన కమీటీలని ఏర్పాటు చేసింది.

- ఆడిట్ కమీటీ
- రెమ్యూనిరేషన్ కమిటీ

b) బోర్డు సమావేశాల వద్ద చర్చలలో చురుకుగా పాల్గొనడం.

కంపనీ బోర్డు సమావేశాల వద్ద చర్చలలో సభ్యులు చురుకుగా పాల్గోని మరియు దూరదృష్టిగల నాయకత్వాన్నిచ్చి,వ్యాపారానికి వాస్తవమైన సహాయం చేసి, సంస్థకి దర్శకత్వాన్నిచ్చి, స్టేక్ హోల్డర్ లతో పాటు చట్ట మరియు నియంత్రణ అవసరాల భాధ్యతల్ని కంపెనీ నెరవేర్చే విధంగా చూడాలి. ఏదైనా కార్యకలాపాల భాధ్యతల్నిస్తే, డైరక్టర్లు కంపెనీ వ్యాపారంలో పాల్గొంటూ, సంస్థ, తోటి సభ్యుల క్షేమం కోరి నిజాయతీగా నమ్మకంగా పనిచేయాలి మరియు జాగ్రత్తగా, శ్రద్ధగా మరియు పోల్చతగ్గ పరిస్థితులలో వివేకముగల వ్యక్తి చూపించే సామర్థ్యము కనబరచాలి. లావాదేవీల యాజమాన్యాన్ని మరియు కంపెనీ వ్యాపారాన్ని, కార్యకలాపాల యాజమాన్యం యొక్క స్వాతంత్రాన్ని ఆటంకం కలిగించకుండా అనుమతిస్తూ, పర్యవేక్షించడం వారి భాధ్యత.

c) కొన్ని రిపోర్టులు/ ఆచరణలు పున: పరిశీలన చేసే విధి:

సమయానుసారంగా నిర్దేశించిన కాల వ్యవధిలో, కంపెనీ వ్యవహారాల్ని వివరించే నిర్దుష్టమైన రిపోర్టులు/ ఆచరణ స్టేంట్ మెంట్లని బోర్డు డైరక్టర్లు పున: పరిశీలన చేయాలి. ఆ విధమైన రిపోర్టులు/

ఆచరణ స్టేంట్ మెంట్లు సూచించే జాబిత ఈ క్రింద ఇవ్వబడింది. చట్ట బద్ధమైన ఆచరణ మరియు కంపెనీ మృదువైన మరియు పారదర్శక కార్యకలాపాల్ని నడిపించడానికి బోర్డుకి సరైనదని భావిస్తే ఈ రిపోర్టులని కలపవచ్చు లేదా సవరించవచ్చు.

a) కంపనీ ఎక్ట్ 1956 క్రింద చట్టబద్ధమైన ఆచరణ రిపోర్ట్, ఒకవేళ ఉంటే.
b) అవసరమైన రిపోర్టులతో త్రైమాసిక మరియు సంవత్సాంతరిక ఫెనాన్సియల్ స్టేంట్ మెంట్లు.
c) సంవత్సరిక కార్యకలాపాల ప్రణాళికలు మరియు బడ్జెట్.
d) ఎక్జిక్యూటివ్, నాన్- ఎక్జిక్యూటివ్ డైరక్టర్లు మరియు ఉద్యోగస్థుల రెమ్యూనిరేషన్ పోలసీ.
e) ప్రివెన్షన్ ఆఫ్ ఇన్ సైడర్ ట్రేడింగ్, బోర్డు మరియు ఉద్యోగస్థుల ప్రవర్తన నియమావళి, ఆధరైజేషన్ పోలసీ మొదలైన అంతర్గత కోడ్ లను అమలు చేయడం మరియు పున:పరిశీలించడం.

d) నిరంతర డిస్ క్లోజర్లు

కంపెనీ చట్టం, ఒప్పందాల లిస్టింగ్ మరియు సంబంధిత చట్టాల క్రింద, నియమితకాలంలో లేదా డైరక్టర్లు చేసిన మునుపటి డిస్ క్లోజర్ లో కాస్త వికాసం కలిగినపుడు, నిర్దుష్టమైన సమాచారాన్ని డైరక్టర్లు కంపెనీకి చెప్పాలి. అటువంటి  డిస్ క్లోజర్ అవసరాల యొక్క సంగ్రహం ఈ క్రింద ఇవ్వబడింది.

i) ఇతర కంపనీలలో ఆసక్తుల డిస్ క్లోజర్

ముందుగా నిశ్చయించిన సమయంలో, నిర్దేశించిన నియమిత కాలంలో, కంపనీ సెక్రటరీ అభ్యర్థించినపుడు మరియు ముఖ్యమైన మార్పులు మధ్యలో సంభవించినపుడు బోర్డు మెంబర్లు వారి ఉద్యోగ సంబంధించిన వివరాలు, ఇతర వ్యాపార ఆసక్తులు మరియు అతనకి నేరుగా లేదా అతని బంధువుల ద్వారా అసక్తి ఉన్న కంపెనీల జాబితా ఇవ్వాలి.

ii) నిర్దుష్టమైన లావాదేవీల యొక్క డిస్ క్లోజర్

కంపెనీ, ఏదైన ఇతర కంపెనీ లేదా సంస్థతో ఏదైనా కాంట్రాక్టు కుదుర్చుకుంటే, కంపెనీలోని ఒక మెంబరు ఆసక్తిని ప్రకటిస్తే, అటువంటి సహాయం లేదా ఏర్పాటును బోర్డుకి వెంటనే తెలియ చేయాలి. దీనిని సంవత్సరాంతర ఫైనాన్సియల్ స్టేంట్ మెంట్ల లో చెప్పాలి.

iii) అతనికి ఆసక్తి ఉన్న కంపెనీలు తీవ్రంగా విఫలమయితే వాటి యొక్క డిస్ క్లోజర్

బోర్డు సభ్యులు, తాము డైరక్టర్లుగా ఉన్న ఏదైనా కంపెనీ, ఫైనాన్సియల్ సంస్థలకు లోన్ తిరిగి చెల్లించడంలో, వాటిపైన వడ్డీ చెల్లించడంలో, ఫిక్స్ డు డిపాజిట్లని తిరిగి చెల్లించడంలో విఫలమవడం, సంవత్సారాంతర ఎక్కౌంట్లు ఫైలింగ్ చేయకపోవడం, సెబీ చట్టాలను మరియు ఇతర సంబంధిత చట్టాలను పెద్దగా ఉల్లంఘించిడం వంటి త్రీవ్రమైన వైఫల్యాలకి అతీతంగా ఉండేలా చేయాలి.ఎప్పుడైనా అటువంటి పరిస్థితి వచ్చినపుడు, డైరక్టర్లు కంపెనీ సెక్రటరీని తీసుకోబోయే తగిన చర్యకోసం కంపెనీ సెక్రటరీని సంప్రదించి బోర్డుకి తెలియచేయాలి. ఈ విషయముపై సంవత్సర ప్రాతిపదిక మీద, నిర్దేశించిన ఫార్మేట్ లో, కంపనీకి ప్రకటనని ఇవ్వాలి.

iv) షేర్ హెూల్డింగ్ మరియు డైరక్టర్ షిప్ డిస్ క్లోజర్

బోర్డు మెంబర్లు ఏమి చెప్పాలంటే:

సభ్యునిగా చేరే సమయంలో కంపెనీ మరియు / లేదా అనుబంధిత సంస్థలలో లాభదాయక మైన భాగస్వామ్యం మరియు తరువాత అవసరమైనంత మార్పు జరిగినపుడు/ డైరక్టరుషిప్ యొక్క అంతర్గత ట్రేడింగు నియంత్రణ వివరముల క్రింద వచ్చినప్పుడు/సభ్యునిగా చేరే సమయంలో మరియు ఆ సంవత్సరం తరువాత ప్రతీసారి, ఇతర కంపెనీలలో సభ్యత్వ వివరాలు తెలియచేయాలి. ఆ సంవత్సరంలో ఏదైనా మార్పు జరిగినపుడు కంపెనీకి తెలియ చేయాలి,తరువాత వెంటనే జరిగిన సమావేశములో బోర్డు చేత రికార్డు చేయించాలి.

**3. భాగస్వాముల కొరకు డైరక్టరు మరియు ఉద్యోగులు పాటించవలసిన నియమం:**

a) కంపెనీ యొక్క అందరి భాగస్వాముల అత్యంత లాభం కోసం, నమ్మకంగా, న్యాయంగా నిర్ణయాలు తీసుకుని, మిక్కిలి నిజాయితీతో వారి విధులను నిర్వర్తించాలి.
b) వారి స్వతంత్రమైన వివేకము ప్రభావితం కాకుండ , కంపనీ మరియు దాని భాగస్వాముల మంచి అభిరుచులనుసారంగా కావలసినంత జాగ్రత్త , సమర్ధత మరియు శ్రద్ధతో పని చేయాలి.
c) స్పర్సనీయమైన లేదా అస్పర్సనీయమైన కంపనీ యొక్క ఎటువంటి ఆస్తులనైనా, విలువ తగ్గ కుండా లేదా పోకుండా ఉండేలా మరియు బోర్డు లేదా ప్రస్తుతం సంస్థ ఏర్పాటు ప్రకారం ఎవరైనా ఇతర సామర్థ్యంగల అధికారి ఆమోదం లేకుండా అటువంటి ఆస్తులను వారి స్వంత అవసరాలకు స్వంతం చేసుకోకుండా ఉపయోగించాలి.

d) వారి అత్యంత సామార్థ్యాలైన పరిజ్ఞానము మరియు నేర్పులను ఎల్లపుడూ కంపనీ మరియు దాని భాగస్వాముల కొరకు విధులను నిర్వర్తించాలి.

e) భాగస్వాముల హక్కులను కాపాడే చట్టాలని మరియు అన్ని నియంత్రణల్ని పాటించడానికి మరియు భాగస్వాముల విలువల్ని పెంచడానికి **ఐ సి సి ఎల్** కంకణం కట్టింది. కంపనీ వ్యాపారానికి సంబంధించిన అన్ని విషయాల గురించి భాగస్వాములకు బోర్డు డైరక్టర్లు తప్పకుండా, చక్కగా చెప్పాలి మరియు సంబంధిత నియంత్రణలు మరియు ఒప్పందాల ప్రకారం అటువంటి సమాచారాన్ని చెప్పాలి.

f) కంపనీ రహస్య సమాచారాన్ని కలిగి ఉండడంవల్లగాని మరియు అందుబాటులో ఉండడంవల్లగాని కంపనీ యొక్క ఏ డైరక్టరు లేదా ఉద్యోగి లాభం పొందడం గాని లేదా ఇతరులు లాభం పొందేలా సహాయంచేయడం గాని చేయరాదు. అందువలనే ఈ సమాచారం అంతర సమాచారమైంది. ఎప్పుడు వర్తిస్తే అప్పుడు సెబీ చే విడుదుల చేసిన అంతర్గత ట్రేడింగ్ మార్గదర్శకత్వాల్ని డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు పాటించాలి.

నిర్ధుష్టమైన అధికారం లేకుండా ఏ విధమైన సమాచారాన్ని నియమంప్రకారంగా గాని లేదా అక్రమంగా గాని డైరక్టర్లు / ఉద్యోగస్థులు , పత్రికలవారికి కాని లేదా ఏదైన ఇతర పబ్లిసిటీ మీడియాకి గాని ఇవ్వరాదు.

అంతర్గత సమాచారం ఈ క్రింది వాటిని కలిగి ఉంటుంది:

- వ్యాపారాన్ని లేదా వ్యాపార సంస్థల్ని కొనడం లేదా అమ్మడం
- కొత్త ఉత్పాదనల ప్రవేశాల లేదా వికాసాల ప్రకటనలు
- లాభాలు, సంపాదనలు మరియు డివిడెండ్లు మొదలైన ఫైనాన్షియల్ సమాచారం
- తిరిగి వెలకట్టిన ఆస్తుల వివరాలు
- పెట్టుబడి నిర్ణయాలు/ ప్రణాళికలు
- పెద్ద పనుల ఒప్పందాలు
- నిధులని పెంచడం
- గుర్తుంపు పొందిన స్టాక్ ఎక్స్చేంజ్ లిస్టులో ఉంటే, కంపనీ యొక్క షేర్ మార్కెట్ ధరకు సంబంధించిన సున్నితమైన ధర సమాచారం.
- నాన్ డిస్ క్లోజర్ ఒప్పందం మీద సంతకం చేసిన సమాచారం.

**4. ఉద్యోగస్థుల కొరకు డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు పాటించవలసిన నియమం:**

a) ఉద్యోగస్థులకి సముచితమైన రెమ్యూనిరేషన్ ఇవ్వడం.

b) ఆరోగ్యవంతమైన, ఎర్గోనమిక్ మరియు సురక్షిత పని వాతావరణం ఉద్యోగస్థులకి కల్పించడం.

c) ఉద్యోగస్థులకు సంబంధించిన చట్టాలని మరియు నియంత్రణలని నిక్కచ్చిగా అనసరించడం.

d) ఉద్యోగస్థులను సభ్యతతో చూడడం మరియు అతని/ఆమె వ్యక్తిత్వం మరియు మానవత్వానికి కావలసిన మర్యాద నివ్వడం.

e) సంస్థలో జరగుతున్న అక్రమమైన పనులని తెలియ చేసే అవకాశాన్ని ఉద్యోగస్థులకివ్వడం.

f) ఉద్యోగస్థుల యొక్క అర్హత,నేర్పు,పరిజ్ఞానం మరియు సామర్థ్యం ఆధారంగా ఇన్సెంటివ్ లను ఉద్యోగస్థులకివ్వడం మరియు ప్రోత్సాహించడం.

g) వారి వృత్తి పరమైన పరిజ్ఞానం ఆధారంగా ఉద్యోగస్థుల యొక్క వ్యాఖ్యానాలని మరియు సలహాలని పరిగణించాలి మరియు ఉద్యోగస్థుల పరిజ్ఞాన వికాసానికి మరియు సామర్థ్యానికి సమాన అవకాశాలతో ప్రాముఖ్యతని ఇవ్వాలి.

h) జాతి,కుల,మత,రంగు,పూర్వీకుల,వివాహం,లింగం,వయస్సు,దేశీయుత మరియు వింకలాంగికత్వం తో నిమిత్తం లేకుండా ఉద్యోగస్థులందరికీ మరియు ఉద్యోగము కొరకు ధరఖాస్తు చేసిన అర్హతగల ధరఖాస్తుదారులందరికీ సమాన అవకాశాలు కల్పించాలి.

i) పోలసీకి అనుగుణంగా శారీరక,వాగ్రూపంగా లేదా మానసికమైన లైంగిక ఇబ్బందులు లేకుండా పని వాతావరణాన్ని కాపాడి మరియు ఉద్యోగస్థులందరినీ మర్యాదగా చూడాలి.

j) ఉద్యోగుస్థుల మధ్య సమైక్యత మరియు సామరస్యాన్ని కలిసికట్టుగా సృష్టించి పాటించాలి.

k) కంపనీ లేదా గ్రూపు అభిరుచులను లేదా వ్యాపారాన్ని వ్యతిరేకంగా ప్రభావితం చేయనంతవరకు, **ఐ సి సి ఎల్** ఉద్యోగి తమ ప్రైవేటు జీవితంలో పౌర,లేదా రాజకీయ వ్యవహారాలలో మరియు విద్యా, సాంస్కృతిక లేదా ఏదైన సాంఘిక కార్యకలాపాలలో చురుకైన పాత్ర కొరకు ప్రయత్నించవచ్చు.

**5. ఖాతాదారుల కొరకు డైరక్టరు మరియు ఉద్యోగస్థుల పాటించవలసిన నియమం:**

a) వారి ఖాతాదారులకి మంచి సేవలని అందించడం.

b) వినియోగదారులతో అంగీకరించిన షరతులని నిక్కచ్చిగా అనుసరించడం.

c) ఖాతాదారులకి మరియు సంస్థకి నిరంతరంగా ప్రయోజనాలని పెంచడానికి మార్గాలని అన్వేషించాలి.

d) ఖాతాదారుని స్వంత లేదా కోర్పరేట్ లేదా రెండూ రహస్యాల్ని తమ స్వంత లేదా వారి సంబంధిత పార్టీల ఆసక్తుల కొరకు అన్యాయంగా ఉపగించకుండా ఖాతాదారుని రహస్యాల్ని నిక్కచ్చిగా దాచి ఉంచాలి.

**e)** ఒకవేళ ఒప్పందంలోని ఏదైన షరతుని నిర్వర్తించ లేకపోతే, పరస్పర సంతృప్తి కరమైన పరిష్కారం కొరకు ముందుగా ఖాతాదారునికి తెలియపరచాలి.

### 6. చట్టబద్ధమైన అధికారుల కొరకు డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు పాటించవలసిన నియమం:

చట్టబద్ధమైన అధికారులు పబ్లిక్ డిస్ క్లోజర్లకి సంబంధించిన విచారణ జరిపితే ఖచ్చితమైన జవాబులు వెంటనే ఇవ్వాలని డైరక్టర్లు మరియు ఉద్యోగుల నుంచి కంపనీ ఆశిస్తుంది. చట్టబద్ధమైన అధికారులకు పూర్తి,చక్కని,ఖచ్చితమైన మరియు సమయోచితమైన కంపనీ ఫైలింగ్ చేయడానికి, డైరక్టర్లు మరియు ఉద్యోగస్థులు అవసరమైన సమాచారాన్నంతా కావలసినట్లుగా ఇస్తారని ఆశిస్తుంది.

### 7. కంపనీ చట్టం 1956 ప్రాధాన్యత:

ఒకవేళ కంపెనీ చట్టం 1956 ఎపైనా నిబంధనలు మరియు అందులో ఉన్న ఎపైనా నియమాలు మరియు అందులో ఉన్న ఏమైన నియమాలు మరియు నియంత్రణలు ఈకోడ్ కి విరుద్ధంగా ఉంటే కంపెనీ చట్టం 1956లోని నియమాలు మరియు అందులో ఉన్న ఏపైన నియమాలు మరియు నియంత్రణలు చెల్లుతాయి.

### 8. ఈ కోడ్ కి సవరణ :

కంపెనీ బోర్డు డైరక్టర్లు మాత్రమే ఈ కోడ్ ని సవరించవచ్చు, మార్చవచ్చు లేదా వదలిపెట్టవచ్చు మరియు సంబంధిత చట్టాలకి అవసరమైతే ఆ సవరణలని బహిరంగంగా తెలియ చేయాలి. పోలసీ ప్రకారం సాధారణంగా బోర్డు ఈ కోడ్ ని వదలిపెట్టడానికి అనుమతినివ్వదు.